అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
శుక్రవారం 29, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :252 | పేజీలు :06

## సంక్రాంతికి రైతు భరోసా..



- వచ్చే నెలలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం
- మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్డు..
- మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

05

## దారుణం

- దంపతులను కబళించిన రోడ్డు ప్రమాదం
- ఆటోను ఢీకొట్టిన టాటా ఏస్..
- అక్కడికక్కడే భార్య.. ఆస్పత్రికి తరలిస్తుండగా భర్త మృతి
- గీసుగొండ మండలం ధర్మారం వద్ద ఘటన
- మృతుల స్వస్థలం వరంగల్‌లోని ఉర్సు..
- అతి వేగమే ప్రమాదానికి కారణం..
- పోలీసుల అదుపులో వాహన డ్రైవర్

05

# అక్రమ రిజిస్ట్రేషన్!

- వడ్డేపల్లి ప్రభుత్వ భూమి ఆక్రమణదారులకు రిజిస్ట్రేషన్ శాఖలోని కొందరి హెల్ప్
- సర్కార్ జాగను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న కబ్జాదారులు
- రంగంలోకి దిగిన నిఘా విభాగాలు.. ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఆరా
- వెలుగులోకి వస్తున్న ఆసక్తికర విషయాలు
- చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనాలు

06

రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల సహకారంతో వడ్డేపల్లి వద్ద ప్రభుత్వానికి చెందిన బతుకమ్మ బండ స్థలాన్ని తమ వశం చేసుకున్న కబ్జాదారులకు రిజిస్ట్రేషన్ శాఖలోని కొందరు అధికారులు కూడా తమ వంతు హెల్ప్ చేసినట్లు తెలిసింది. దీంతో ఆక్రమణకు గురైన ఈ ప్రభుత్వ భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సమాచారం. ఫలితంగా రూ.కోట్ల విలువైన సర్కార్ జాగాపై ఆక్రమణదారులకు హక్కులు దక్కినట్లు తెలిసింది. వరంగల్ మహానగరంలో హనుమకొండ వడ్డేపల్లి వద్ద వంద ఫీట్ల రహదారిని ఆనుకుని రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం ఓ సర్వే నెంబర్ లో 33 గుంటల ప్రభుత్వ భూమి ఉండటం, పదేళ్ల క్రితం ఈ భూమిలో కబ్జాపర్వం ఆరంభం కాగా అప్పట్లో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలమని అడ్డుకోవడం, సర్కారు జాగ అని బోర్డు ఏర్పాటు చేయడం, తర్వాత కొన్నేళ్ల క్రితం అధికారుల సాక్షిగా రూ.కోట్ల విలువైన ఈ భూమి కబ్జా కావడంపై బుధ, గురువారం 'అక్షరదర్బార్, పత్రికలో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ కథనాలతో వడ్డేపల్లి వద్ద జరిగిన ప్రభుత్వ భూమి ఆక్రమణపై తాజాగా చర్చ తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఈ భూమి ఆక్రమణ వ్యవహారంపై రెవెన్యూ శాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. – అక్షరదర్బార్, నిఘా విభాగం




## ఆ భూమి విలువ రూ 9.68 కోట్లు!

## అర ఎకరం పైనే కబ్జా

- అంబేడ్కర్ సెంటర్ నుంచి కేటీకే ఓసీపీ- 2 జంక్షన్ వరకు
- రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణ
- కొనసాగుతున్న సర్వే
- 'అక్షరదర్బార్' కథనాలతో అధికారుల్లో కదలిక

03

# రెడీ..




## పల్లెల్లో పంచాయతీ పండుగ..

### స్థానిక పోరుకు ప్రధాన పార్టీలు సిద్ధం

- కార్యకర్తలను కార్యోన్ముఖులు చేస్తున్న నేతలు
- జనంలోకి వెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ..
- ఏర్పాట్లలో అధికార యంత్రాంగం !
- రిజర్వేషన్ల విషయంలో ఆశావహుల్లో టెన్షన్..
- యువతను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు..
- సంక్రాంతిలోపే షెడ్యూల్.. ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు !

02

పల్లెల్లో పంచాయతీ సందడి మొదలైంది. ఊరు పోరులో పట్టు బిగించేందుకు ప్రధాన పార్టీలు సైతం సిద్ధమయ్యాయి. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు రెడీగా ఉండాలంటూ అధినేతలు కార్యకర్తలను కార్యోన్ముఖులు చేస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేలా.. నిత్యం జనంలో ఉండేలా ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలతో కాంగ్రెస్ ఫుల్ జోష్ మీదుండగా.. దీక్షా దివస్‌తోపాటు గురుకులబాట లాంటి కార్యక్రమాలతో బీఆర్ఎస్.. అధికార, ప్రతిపక్షాలకు దీటుగా బీజేపీ ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతోపాటు సంక్రాంతిలోపే ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడుతుందనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈక్రమంలోనే ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులంతా రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ పంచాయతీ, వార్డుల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అంతేగాక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటి నుంచే యువతను మచ్చిక చేసుకోవడానికి తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

శుక్రవారం
29.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక




- పంచాయతీ పోరుకు ప్రధాన పార్టీలు సిద్ధం
- కార్యకర్తలను కార్యోన్ముఖులు చేస్తున్న నేతలు
- జనంలోకి వెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ..
- ఏర్పాట్లలో అధికార యంత్రాంగం !
- రిజర్వేషన్ల విషయంలో ఆశావహుల్లో టెన్షన్..
- యువతను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు..
- సంక్రాంతిలోపే షెడ్యూల్.. ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు !

# పల్లెల్లో 'స్థానిక' పండుగ..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పల్లెల్లో పంచాయతీ సందడి మొదలైంది. ఊరు పోరులో పట్టు బిగించేందుకు ప్రధాన పార్టీలు సైతం సిద్ధమయ్యాయి. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు రెడీగా ఉండాలంటూ అధినేతలు కార్యకర్తలను కార్యోన్ముఖులు చేస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేలా.. నిత్యం జనంలో ఉండేలా ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలతో కాంగ్రెస్ ఫుల్ జోష్ మీదుండగా.. దీక్షా దివస్‌తోపాటు గురుకులబాట లాంటి కార్యక్రమాలతో బీఆర్ఎస్.. అధికార, ప్రతిపక్షాలకు దీటుగా బీజేపీ ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతోపాటు సంక్రాంతిలోపే ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడుతుందనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈక్రమంలోనే ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులంతా రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ పంచాయతీ, వార్డుల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అంతేగాక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటి నుంచే యువతను మచ్చిక చేసుకోవడానికి తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

## నిబంధన ఎత్తివేత !

జనవరి 31తో సర్పంచుల పదవీకాలం ముగిసిపోగా.. అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలనలోనే పల్లెలు కాలం వెల్లదీస్తున్నాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిపెట్టింది. వచ్చే సంక్రాంతికి షెడ్యూల్‌ను విడుదల చేసి.. ఫిబ్రవరి రెండో వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోన్నట్టు తెలుస్తోంది. మొత్తం మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను జరిపిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 12,867 గ్రామ పంచాయతీలు, 538 జెడ్పీటీసీ, 5,817 ఎంపీటీసీలకు ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు 'ఇద్దరు పిల్లలకు మించి పిల్లలు' నిబంధనను ప్రభుత్వం ఇప్పటికే ఎత్తివేసింది. రిజర్వేషన్లలో మార్పులు చేర్పులకు సంబంధించి వేగవంతం చేసినట్టు సమాచారం. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేపెట్టి.. ఆమోదింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## అట్లయితేనే కాంగ్రెస్ కు మైలేజ్..

స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగానే సమగ్ర కులగణన చేపట్టారు. ఈ ప్రక్రియను త్వరలోనే పూర్తిచేసి.. డిసెంబరు 10నాటికి కమిషన్ నివేదిక అందజేయనున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగానే బీసీ రిజర్వేషన్లపై ఓ నిర్ణయం తీసుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వపరరంగా బీసీ రిజర్వేషన్లను పెంచే అవకాశాలను పరిశీలించనుంది. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న నిబంధనను పాటించాల్సి ఉన్నందున.. ప్రత్యామ్నాయాలను కూడా ప్రభుత్వం ఆలోచిస్తోన్నట్టు సమాచారం. ఇక రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తే.. కాంగ్రెస్‌కు ప్రజల నుంచి సానుకూలత ఉంటుందని, ఆ దిశగా ముందుకెళ్లాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఓర్వలేక మహేష్‌పై ఆరోపణలు

## - ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై బీఆర్ఎస్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆరోపణలు చేయటాన్ని ఏఐసీసీ సభ్యులు, కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నిజాయితీ పరుడైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై జీవన్ రెడ్డి మతిలేని చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ జీవితం తెరిచిన పుస్తకం వంటిదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఎదిగిన కొద్దీ ఒదగమనే పద్ధతిలో పనిచేసే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఒక ఎన్ఎస్ యూఐ విద్యార్థిగా సామాన్య కార్యకర్త స్థాయి నుంచి పనిచేసి అంచలంచెలుగా పార్టీలో ఎదిగిన వ్యక్తి మహేష్ కుమార్ గౌడ్ గా తెలిపారు. నిజామాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీలో మహేష్ కుమార్ ఎదుగుదలను ఓర్వలేక జీవన్ రెడ్డి జలసీ, అక్కసుతో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనేక ఆరోపణలను ఎదుర్కొంటున్న జీవన్ రెడ్డి బలహీన వర్గమైన గౌడ సామాజిక వర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షుడు హోదాలో ఉన్న మహేష్ కుమార్ గౌడ్ పై నోరు పారేసుకుంటే తగిన గుణపాఠం తప్పదని బొద్దిరెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆరోగ్యానికి ప్రాధాన్యత

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు చెందిన 163 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవినాయక్, నాయకులు చాపల బాపురెడ్డి, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్ కుమార్, వెన్నెం సోమిరెడ్డి, గోపి నాయక్, వెలుగు మహేశ్వరి, అనిత, రాములమ్మ, రాణి, నరేష్, రమేష్ నాయక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ వల్లే తెలంగాణ..

- * మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్
- * హన్మకొండలో ఘనంగా దీక్షాదివస్..

అక్షరదర్బార్, హన్మకొండ: కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం దీక్ష దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపివేసిందని, రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించేలా చేసిందని, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేలా చేసిందన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ ఆమరణ దీక్ష మైలురాయిగా నిలిచిందని, నవంబర్ 29వ తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, సతీష్ కుమార్, తాటికొండ రాజయ్య, మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్, నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

అక్షరదర్బార్, హన్మకొండ: ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్‌ను కాజీపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే తో కలిసి నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మహిళలతో సరదాగా ముచ్చట్టించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు రూ. 500లకే వంట గ్యాస్, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు. మహిళల మౌళిక వసతుల కల్పనలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


క్యాంటీన్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని




భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి కేటీకే ఓసిపి-2 గని జంక్షన్ వరకు జరిపి అన్యాక్రాంత సింగరేణి భూమిలో నిర్మించిన భవనాలు. చిత్రంలో సింగరేణి సంస్థ పాతిన హద్దు రాళ్లు.

# ఆ భూమి విలువ రూ.9.68 కోట్లు!

- అంబేద్కర్ సెంటర్ నుంచి కేటీకే ఓసీపీ- 2 జంక్షన్ వరకు రోడ్డుకి ఇరువైపులా అర ఎకరం పైనే కబ్జా... కొనసాగుతున్న సర్వే
- పెద్ద ఎత్తున భూ ఆక్రమణ జరిగినా మిన్నకుండి పోయిన సంబంధిత సింగరేణి విభాగం
- కార్పొరేట్ స్థాయి అధికారుల ఆదేశాలతో కదిలిన స్థానిక అధికార యంత్రం
- భూ ఆక్రమణను పట్టించుకోవడం పట్ల సింగరేణి కార్మికుల తీవ్ర ఆగ్రహం
- అన్యాక్రాంతమైన భూమికి గజం రూ.20 వేల నుంచి రూ.75 వేలు పలుకుతున్న ధర
- 'అక్షరదర్బార్' కథనాలతో అధికారుల్లో కదలిక

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కాలనీ మీదుగా కేటీకే ఓసీపీ-2 వరకు సింగరేణి రోడ్డు ఇరువైపులా తక్కువలో తక్కువ సింగరేణి సంస్థకు చెందిన అర ఎకరం (20 గుంటలు) భూమి అన్యకాంతమైనట్లు తెలుస్తుంది. ఈ సింగరేణి రోడ్డుకు ఇరువైపులా ఉన్న సింగరేణి భూమిలో సింగరేణి సంస్థ హద్దురాళ్లను పాతింది. పలువురు భూ ఆక్రమణదారులు సింగరేణి సంస్థ వేసిన హద్దురాళ్ళను దాటి సింగరేణి సంస్థ విలువైన భూమిని ఆక్రమించుకొని కొంత భాగంలో పక్కా భవనాలను నిర్మించుకుని అద్దెకిస్తున్నారు.

**- అన్యాక్రాంతమైన భూమి విలువ ఎంతంటే..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేటీకే ఓసిపి-2 వ జంక్షన్ నుండి సుభాష్ కాలనీ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సింగరేణి రోడ్డుకు ఇరువైపులా ఉన్న సింగరేణి భూమికి పక్కనున్న ప్రైవేటు భూమి గజానికి రూ .20 వేల నుంచి నుంచి రూ.75 వేల వరకు బహిరంగ మార్కెట్ లో ఈ ప్రాంతంలో ధర పలుకుతుంది. సింగరేణి భూమి ఈ రోడ్డు ఇరువైపులా 2,420 గజాల (20 గుంటల) భూమి అన్యక్రాంతమైంది. బహిరంగ మార్కెట్ ధర ప్రకారం అన్యకాంతమైన సింగరేణి భూమికి గజానికి ఎంత లేదన్న సగటున రూ.40 వేలు ధర కట్టిన అర ఎకరానికి రూ.9 కోట్ల 68 లక్షల అవుతున్నాయి. ఇన్ని కోట్ల విలువైన సింగరేణి భూమి అన్యక్రాంతమైన కళ్లున్న కబోదుల సింగరేణి సంబంధిత విభాగాల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**- కార్మిక వర్గంలో తీవ్ర ఆగ్రహం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనే ప్రధాన వాణిజ్య సెంటర్ అయిన అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్ స్టేషన్, సుభాష్ కాలనీ మీదుగా ఓసిపి-2 గని వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న సింగరేణి విలువైన భూమిని పెద్ద ఎత్తున అన్యకాంతమైన ఇన్నాళ్లు ఎందుకు భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకొని సంబంధిత సింగరేణి భూమిని స్వాధీనం చేసుకోకుండా మిన్నకుండి పోతున్నారనే విషయమై సింగరేణి కార్మిక వర్గం సంబంధిత విభాగాల అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. తాము క్వార్టర్ ముందు నివాసం సరిపోక చిన్న షెడ్ వేసుకుంటే ఆగ మేఘాల మీద వచ్చి కూల్చి వేసే సంబంధిత అధికారులు సిబ్బంది ఇంత విలువైన భూమి కళ్ల ముందు అన్యకాంతమైన విషయం కనబడుతుంటే ఎందుకు మిన్నకుండి పోతున్నారని సింగరేణి కార్మిక వర్గం ప్రశ్నిస్తుంది.

**- కదిలిన అధికార యంత్రాంగం**

విలువైన సింగరేణి భూమి అన్యకాంతం విషయమై 'అక్షరదర్బార్' లో వరుసగా కథనాలు వస్తుండడంతో సింగరేణి సీఎండీ, డైరెక్టర్ల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు కదిలారు. మంగళవారం నుంచి అన్యకాంతమైన భూమి విషయమై సర్వే నిర్వహిస్తున్న విషయం విధితమే.

# ఘనంగా దీక్షా దివస్..

* ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో వేడుకలు
* ఉత్సాహంగా పాల్గొన్న గులాబీ శ్రేణులు
* దశాబ్దాల తెలంగాణ కల కేసీఆర్ దీక్షతోనే సాధ్యమైందని నేతల వ్యాఖ్య

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఆరు జిల్లా కేంద్రాల్లో ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్‌లోని నాని గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. స్వరాష్ట్రం కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతోనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. హన్మకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ వాణీదేవి విచ్చేశారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి జయశంకర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేశారు. దీక్షాదివస్‌తో గులాబీ దళంలో మరోమారు ఉద్యమస్ఫూర్తిని రగిలించే ప్రయత్నం చేశారు నేతలు.



# కేసముద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటయ్యేనా?

- ఐదేళ్ల క్రితమే ప్రతిపాదనలు..
- నేటికీ కార్యరూపం దాల్చని వైనం..
- కేసముద్రంలో ప్రమాదం జరిగితే 18 కి.మీ దూరం నుంచి శకటాలు రావాల్సిందే..
- సకాలంలో ఫైరింజన్ రాక భారీ ఆస్తి నష్టం
- అధికారులు,ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికుల వేడుకోలు




అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కలగానే మిగిలింది.34 పంచాయతీలు,380 వార్డులు, 68,886 మంది జనాభా గల నియోజవర్గ ప్రధాన కేంద్రమైన కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రం(ఫైర్ స్టేషన్)ఏర్పాటు చేయాలని ఐదేళ్ల క్రితమే ప్రతిపాదన చేశారు.అయితే ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు.గ్రామీణ,పట్టణ ప్రాంతం మిళితమైన కేసముద్రంలో పరిశ్రమలు,ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,హోటళ్లు,బహుళ అంతస్థుల భవనాలు ఉన్నాయి.దీంతో పాటు గ్రామాలు, వార్డుల్లో ఇప్పటికీ పూరిపాక ఆవాసాలు న్నాయి.ఇక వ్యవసాయపరంగా వరి,పత్తి,మిర్చి,మొక్కజొన్న,పసుపు తోటలు సాగులో ఉన్నాయి. అధిక జన సాంద్రత,విద్య,పారిశ్రామిక, వ్యాపార రంగాలు ఉన్న కేసముద్రంలో ఏదైనా భారీ అగ్నిప్రమాదం సంభవిస్తే సుమారు 18 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఫైరింజన్ వచ్చే వరకు వేచి ఉండాల్సిందే. గత రెండేళ్ల క్రితం కేసముద్రం మండల పరిధిలోని అనేక ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించిన సంఘటనలు అనేకం ఉన్నాయి.ఈ ప్రమాదాల్లో లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో అగ్నిప్రమాదం జరిగినప్పుడు సకాలంలో మంటలు అదుపులోకి రాక భారీ నష్టం జరుగుతోంది. కేసముద్రంలో ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే మహబూబాబాద్ నుంచి ఫైరింజన్ ఇక్కడికి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది.

**- ఫైరింజన్ రావడానికి అరగంట సమయం**

మహబూబాబాద్ లోని అగ్నిమాపక కేంద్రం సుమారు 18 కిలో మీటర్ల దూరంలో ఉంది.కేసముద్రంలో అగ్నిప్రమాదం జరిగితే అక్కడ నుంచి అగ్నిమాపక శకటాలు ఎంత వేగంగా వచ్చినా అరగంట సమయం పడుతుంది.ఈ అరగంట సమయంలోనే జరగరాని నష్టం జరిగిపోతుంది.అదే కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రం ఉంటే ఈ పరిస్థితి తలెత్తకుండా నష్ట నివారణ చర్యలు వేగంగా చేపట్టే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ ప్రాంతంలో చాలా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. ఆక్రమణలను తొలగించి అందులో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానికులు అంటున్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు....

**కేసముద్రంలో ఏర్పాటు చేయాలి**

**పవన్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి**



కేసముద్రం మండల కేంద్రంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయాలి.దింతో రైతులకు,వ్యాపారస్తులకు సకాలంలో ఆస్తి నష్టం జరగకుండా కాపాడవచ్చు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం అయిన అందుకనగణంగా అడుగులు వేయాలి.దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి చర్యలు చేపట్టాలి.

శుక్రవారం
29.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# నేరాల నియంత్రణకు చర్యలు

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**ఘనపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ**



ఘనపురం పీఎస్ లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్ర కిరణ్ ఖరే పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఘనపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులు, విధుల నిర్వహణ, పరిష్కారం, పోలీస్ స్టేషన్లోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సంబంధించిన చర్యల గురించి ఎస్సై అశోక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ కేసులు, రికార్డులు అదేవిధంగా రికార్డ్ రూమ్, రైటర్ రూమ్, లాకప్ రూం వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత ఎస్పీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. దొంగతనాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్ ఘనపురం ఎస్సై అశోక్, సీసీ ఫసియుద్దిన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

# సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేపట్టాలి

**రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ కు బిట్స్ స్కూల్ విద్యార్థులు**

**బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్**

అక్షర దర్బార్,నర్సంపేట : మారుతున్న కాలానుగుణంగా సైన్స్ అండ్ టెక్నాలజీ పెరుగుతున్న ఈ తరుణంలో అనేక మంది మేధావులు తమ జ్ఞానాన్ని ఉపయోగించి అనేక నూతన ఆవిష్కరణలు చేశారనీ, వారి జ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు చేపట్టాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ సూచించారు. నర్సంపేట రూరల్ మండలంమహేశ్వరం శివారులోని శివాని పాఠశాలలో మూడు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో డి. హస్రిక (9వ తరగతి) డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగంలో 'అండర్ గ్రౌండ్ కేబుల్ ఫాల్ట్ డిటెక్టర్' ను తయారుచేసి తమ ప్రతిభను నిరూపించుకుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు.కాగా 9వ తరగతి చెందిన వి. శ్రీజ మ్యాథ మెటికల్ మాడలింగ్ –ఓవర్ లోడ్ కంట్రోలింగ్ ట్రాన్స్పోర్ట్ సిస్టం లో రెండవ స్థానాన్ని సంపాదించగా, టి. సహస్ర (9వ తరగతి)ఫుడ్ హెల్త్ అండ్ హైజీన్ యూజెస్ – యూజెస్ ఆఫ్ మిల్లెట్స్ లో కన్సోలేషన్ బహుమతి పొందింది. ఎస్. హరిప్రియ (8వ తరగతి) రిసోర్స్ మేనేజ్మెంట్ లో లోకాస్ట్ సోలార్ పవర్ సిటీ విత్ ఎకో ఫ్రెండ్లీ అనే అంశంపై ప్రాజెక్టు సమర్పించి కన్సోలేషన్ బహుమతిని పొందింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. వీరిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు గౌతం, పూర్ణిమ, ఓదెలు, ప్రీతి, రాజ్ కుమార్, సంపత్, రాజు లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల దొంగలు అరెస్టు

అక్షర దర్బార్, పరకాల : గత నెలలో దామెర మండల పరిధిలోని పులుకుర్తి గ్రామ శివారులో చంద్రగిరి గుట్ట ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపగా దామెర రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక.అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నేరస్థులు భూక్య శ్రీను,గొలుసుల నరేష్, భరత్ కుమార్, లింగంపల్లి నాగరాజు , బొంత రమేష్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నేరస్తులు పరారీలు ఉన్నారు. చాకచక్యంగా నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేసిన దామెర ఎస్సై కొంక అశోక్ పోలీసు సిబ్బందిని అభినందించారు.





# హామీలన్నీ తప్పక అమలు చేస్తాం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, రేగొండ: అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ సెంటర్ లో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్ప కాయల నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం గడుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అయ్యాయని ఇది ప్రభుత్వ విజయాన్ని ఎమ్మెల్యే అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహారెడ్డి, ఎన్ ఎస్సార్ అధినేత సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు మేకల బిక్షపతి, ఏడేళ్లి రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు, జగ్గయ్యపేట నారాయణపురం గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రావుల పల్లి గ్రామంలో రామాలయం ప్రహరీ గోడను ప్రారంభించారు. దమ్మన్న పేట గ్రామంలో బాక్స్ కల్వర్టు పనులకు, రేపాక బాలయ్య పల్లి గ్రామాల్లో నూతన జీపి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామన్నగూడెం, తిరుమలగిరి, దమ్మన్నపేట, రాయపల్లి, కనిపర్తి , నాగూర్లపల్లె గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల రమణా రెడ్డి,జాతర చైర్మెన్ రొంటాల వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,ఉపాధ్యక్షుడు మంతేపూరి తిరుపతి,నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి, కట్ల సత్యనారాయణ రెడ్డి, పల్నాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

# లగచర్ల భూసేకరణ రద్దు

*** రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం**

*** గిరిజనుల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం**

అక్షరదర్బార్, హైదరాబాద్: రేవంత్ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూ వివాదంలో గిరిజనుల ఆందోళనకు ప్రభుత్వం వెనక్కితగ్గింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. భూసేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రకటన చేశారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అసలేం జరిగిందంటే..లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈనెల 11న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు ప్రజల అభిప్రాయ సేకరణ కోసం గ్రామానికి చేరుకోగా వారిపై స్థానిక రైతులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వెంకట్ రెడ్డి అనే ప్రత్యేక అధికారి తీవ్రంగా గాయపడ్డారు. అంతేకాకుండా, కలెక్టర్ సహా ఇతర అధికారుల వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే మురళి నాయక్**

అక్షర దర్బార్,కేసముద్రం : ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.శుక్రవారం నాడు మండలంలోని అన్నారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు.సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని,ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బీఆర్ఎస్,బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు.రైతులకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ధనసరి సింగిల్ విండోవైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, డి టి ఎర్రయ్య,ఎంపీడీవో క్రాంతి,ఏవో వెంకన్న,సీఈఓ వెంకటాచలం,బండారు వెంకన్న,దస్రునాయక్,కదిరే సురేందర్,బండారు దయాకర్,పృద్వి,వాసు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



డీఎఫ్ ఓను సన్మానిస్తున్న జాతర కమిటీ సభ్యులు

## పాండవుల గుట్ట, బుగులోనీ జాతరను సందర్శించిన డీఎఫ్ఓ

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో గల పాండవుల గుట్ట, బుగులోనీ జాతర గుట్టలను భూపాలపల్లి జిల్లా డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. స్థానిక అధికారులతో కలిసి పాండవుల గుట్ట పైకి వెళ్ళి గుట్ట పై ఉన్న రాక్ క్లైంబింగ్ ,గొంతెమ్మ గుడి,మేకల బండ, ముంగీస బండ,ఏనుగు తొండం తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులు,అధికారులతో కలిసి బుగులోనీ వెంకటేశ్వర స్వామి కొండపై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డిని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,ఉపాధ్యక్షుడు మంతెపురి తిరుపతి, కోశాధికారి పల్నాటి శ్రీనివాస్, జాతర మాజీ ఛైర్మెన్ లు కట్ల మధుసూదన్ రెడ్డి, కడారి జనార్ధన్,గ్రామస్తులు గంగదారి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

### పాండవుల గుట్టలో వసతులు కల్పించాలి

పాండవుల గుట్టల్లో వసతులు కరువయ్యాయి.తాగు నీటి సౌకర్యం,మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి.గతంలో పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన మంచి నీటి వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదు.అలాగే మహిళల కోసం ఏర్పాటు చేసిన మరుగు దొడ్లు,బాత్రూమ్ లు శిథిలావస్థకు చేరుకున్నాయి.అధికారులు దృష్టిసారించి వాటికి మరమ్మత్తులు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు.

### జాతరలో భక్తుల కోలాహలం

కార్తీక మాసం చివరి రోజు కాగా శుక్రవారం బుగులోనీ జాతరకు భక్తులు పోటెత్తారు.దీంతో కొండపై గుహలో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ముగిసి పది రోజులు కావస్తున్న భక్తుల తాకిడి తగ్గడం లేదు.

# ఆర్థిక ఎదుగుదలకు 'మహిళా శక్తి'

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మహిళా మణులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా సమాఖ్యలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. క్యాంటీన్ నిర్వాహకురాలు అజ్మీరా విజయను క్యాంటీన్ నిర్వహణపై ఆరా తీశారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తుందని, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈఓ రాజేందర్ తదితరులు కలెక్టర్ తో పాటు అల్పాహారం చేశారు.



## దంపతులను కబళించిన రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొట్టిన టాటా ఏస్..
- అక్కడికక్కడే భార్య.. ఆస్పత్రికి తరలిస్తుండగా భర్త మృతి
- గీసుగొండ మండలం ధర్మారం వద్ద ఘటన
- మృతుల స్వస్థలం వరంగల్‌లోని ఉర్సు..
- అతి వేగమే ప్రమాదానికి కారణం..
- పోలీసుల అదుపులో వాహన డ్రైవర్

అక్షరదర్బార్, వరంగల్: గీసుగొండ మండలం కొనాయమాకుల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెందారు. ఆటోను టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో దంపతులు సుభాన్, సమరీన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు ఉర్సు గుట్టకు చెందిన వారిగా గుర్తించారు. పోలీసుల కథనం మేరకు.. వరంగల్ ఉర్సుకు చెందిన ఎండీ సుభాన్ (30) భార్య సమ్రిన్‌తో కలిసి కొత్తగా తీసుకున్న ఆటోలో గ్యాస్ నింపేందుకు కొమ్మాల పరిధిలోని సీఎన్జీ బంక్‌కు వెళ్లారు. గ్యాస్ నింపుకొని తిరిగి వస్తుండగా ధర్మారం గ్రామ శివారులో వరంగల్ నుండి నర్సంపేట వైపు అతివేగంగా వచ్చిన టాటా ఏస్ వాహనం ఎదురుగా ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య సమ్రిన్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సుభాన్‌ను 108 వాహనంలో వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. సుభాని మామ సోఫీ ఫిర్యాదు మేరకు గీసుకొండ పోలీసులు టాటా ఏస్ డ్రైవర్ గడ్డం జస్వంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు. టాటా ఏస్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్త కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కాగా.. రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందడం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.



## చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్,నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ఈర్ల రవి – స్వరూప దంపతుల పుత్రిక నామిక మొదటి పుట్టిన రోజు వేడుకలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, బిజేపి జిల్లా నాయకులు తడుక అశోక్, బిజేపి నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శిలు బచ్చు వేంకటేశ్వరావు గారు మరియు తడుక వినయ్ గారు, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, మండల ఉపాధ్యక్షుడు పెరుమల్ల కోటి గారు, బిజేపి నాయకులు రాధారపు అశోక్ గారు, మండల సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు, మండల యువ మోర్చా అధ్యక్షులు గుగులోతు తిరుపతి,ఓబీసీ అధ్యక్షులు ఈర్ల నాగరాజు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగిరెడ్డి రాజిరెడ్డి, డికొండ సునీల్, మండల సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు, బానోతు రాందన్, ఆనుమండ్ల బుచ్చిరెడ్డి, బుక్య సారయ్య, గుండెబోయిన నవీన్, అజ్మీర లాలు, మైపాల్ పాల్గొన్నారు




చిన్నారిని ఆశీర్వదిస్తున్న రాణా ప్రతాప్ రెడ్డి

## గ్రామాల్లో సమాచారం సేకరించండి

### విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### పోలీసులకు సీపీ దిశానిర్దేశం

అక్షరదర్బార్, హన్మకొండ: రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి సమాచారాన్ని సేకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు శిక్ష పడేలా సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్‌తో పాటు, ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూధన్, దేవేందర్ రెడ్డి, కిషోర్ కుమార్, పార్థసారథి, విజయ్‌కుమార్, తిరుపతి, భీంశర్మ, సైదులుతో పాటు ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సంక్రాంతికి రైతు భరోసా..

అక్షరదర్బార్, నిజామాబాద్: రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్ లో శుక్రవారం మంత్రి మాట్లాడుతూ... సంక్రాంతికి ఎకరాకు రూ.7 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని వెల్లడించారు. కేసీఆర్ 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదని విమర్శించారు. వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్ వేస్తామని.. మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం వచ్చిన మూడో రోజు నుంచే బావ బామ్మర్ది ప్రజా ప్రభుత్వం పడిపోతుందని విమర్శిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## చెకుముఖి పోటీల్లో 'సిద్ధార్థ' విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో తమ ప్రతిభను చాటి బహుమతులు సాధించినట్లు సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన తూర్పాటి యశ్వంత్, అక్కనపెల్లి అనీష్, . పతంగి శశాంక్ అనే అనే విద్యార్థులు నర్సంపేట లోని ఓ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కంది గోపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించి సన్మానించరు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి. మేడి రమేష్ గౌడ్, దామెర గణేష్ , వల్ల వేణు. విష్ణు. పరమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




- వడ్డేపల్లి ప్రభుత్వ భూమి ఆక్రమణదారులకు రిజిస్ట్రేషన్ శాఖలోని కొందరి హెల్ప్
- సర్కార్ జాగను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న కబ్జాదారులు
- రంగంలోకి దిగిన నిఘా విభాగాలు.. ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఆరా
- వెలుగులోకి వస్తున్న ఆసక్తికర విషయాలు
- చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనాలు

# అక్రమ రిజిస్ట్రేషన్!

**అక్షరదర్బార్, నిఘా విభాగం :**

రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల సహకారంతో వడ్డేపల్లి వద్ద ప్రభుత్వానికి చెందిన బతుకమ్మ బండ స్థలాన్ని తమ వశం చేసుకున్న కబ్జాదారులకు రిజిస్ట్రేషన్ శాఖలోని కొందరు అధికారులు కూడా తమ వంతు హెల్ప్ చేసినట్లు తెలిసింది. దీంతో ఆక్రమణకు గురైన ఈ ప్రభుత్వ భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సమాచారం. ఫలితంగా రూ.కొట్ల విలువైన సర్కార్ జాగాపై ఆక్రమణదారులకు హక్కులు దక్కినట్లు తెలిసింది. వరంగల్ మహానగరంలో హనుమకొండ వడ్డేపల్లి వద్ద వంద ఫీట్ల రహదారిని ఆనుకుని రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం ఓ సర్వే నెంబర్ లో 33 గుంటల ప్రభుత్వ భూమి ఉండటం, పదేళ్ల క్రితం ఈ భూమిలో కబ్జాపర్వం ఆరంభం కాగా అప్పట్లో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలమని అడ్డుకోవడం, సర్కారు జాగ అని బోర్డు ఏర్పాటు చేయడం, తర్వాత కొన్నేళ్ల క్రితం అధికారుల సాక్షిగా రూ.కోట్ల విలువైన ఈ భూమి కబ్జా కావడంపై బుధ, గురువారం 'అక్షరదర్బార్, పత్రికలో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ కథనాలతో వడ్డేపల్లి వద్ద జరిగిన ప్రభుత్వ భూమి ఆక్రమణపై తాజాగా చర్చ తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఈ భూమి ఆక్రమణ వ్యవహారంపై రెవెన్యూ శాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది.

**- రంగంలోకి నిఘా విభాగాలు**

ఇదే సమయంలో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం. వడ్డేపల్లి వద్ద వంద ఫీట్ల రహదారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణపై తమ నెట్ వర్క్ ద్వార ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. ఈ ప్రభుత్వ స్థలానికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు కూడా వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది. రిజిస్ట్రేషన్ శాఖలోని కొందరు అధికారుల హెల్ప్ తో ఆక్రమణదారులు ఈ ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో స్థానికంగా బతుకమ్మ బండగా పిలువబడిన ప్రభుత్వ భూమి ఆక్రమణదారుల్లో ఎవరెవరు ఉన్నారు?, వీరి వెనుక ఉన్న పెద్దలు ఎవరు?, ఈ ప్రభుత్వ స్థలంలో ఎవరికి ఎంత విస్తీర్ణం అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగింది?, ఈ అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకరించిన అధికారులెవరు?, ఆక్రమణ జరిగిన ప్రభుత్వ భూమి విలువ మార్కెట్ రేటు ప్రకారం ఎంత ఉంటుంది? అనే వివరాలను లోతుగా సేకరిస్తున్నట్లు సేకరించే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా తమకందుతున్న సమాచారం విని నిఘా విభాగాల అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నట్లు తెలిసింది. అయితే ఈ భూమి అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణదారులకు ఇది ఎలా రిజిస్ట్రేషన్ జరిగింది, ఈ వ్యవహారంలో చోటు చేసుకున్న పరిణామాలపై..


రేపటి సంచికలో వివరాలు.


## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరేడుపల్లి గ్రామ శివారులో ఈనెల 28న మధ్యాహ్నం సమయంలో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా వెంబడి సమ్మయ్య ఎంబడి శీను అనే ఇద్దరు వ్యక్తులు అడవి పందులు కోసం పెట్టిన కరెంటు వైర్ ను నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్ల తన భర్త రవి చనిపోయాడని మృతుని భార్య మేకల లావణ్య భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు



మాట్లాడుతున్న డీఈవో రవీందర్ రెడ్డి

## రేపటి నుంచి మానుకోటలో వైజ్ఞానిక ప్రదర్శన

అక్షర దర్బార్, మహబూబాబాద్ : శనివారం నుంచి మూడ్రోజుల పాటు మహబూబాఆద్ జిల్లా కేంద్రంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డీఈఓ డాక్టర్ రవీందర్రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహించే




జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యే మురళీ నాయక్ హాజరవుతున్నారని అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ అధికారి మందుల శ్రీరాములు, ఫైనాన్స్ ఎకౌంట్స్ ఆఫీసర్ బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు లచ్చిరాం, డీసీఈబీ సెక్రెటరీ బాలాజీ, కోఆర్డినేటర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పుట్ట మధుకర్ పరామర్శ

అక్షర దర్బార్ మల్హార్ : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పంథకాని వెంకట్ రాజు గారి తల్లి వెంకటమ్మ గారు మరియు పెద్దతుండ్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ డైరక్టర్ జక్కుల లక్ష్మణ్ గారి తల్లి జక్కుల బక్కమ్మ గార్లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. కార్యక్రమంలో మలహర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనే శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మండల నాయకులు వాల యాదగిరి రావు, మాజీ సర్పంచ్లు నాగేశ్వర్ రావు,బండారి సమ్మయ్య సోషల్ మీడియా ఇంఛార్జి అక్కినవెని సుమన్, నాయకులు అన్నమనేని మధుసుదన్ రావు, నారా రమేష్ సురేష్, సమ్మయ్య, గాదె సుధాకర్,రాజాబాపు, శ్రీనివాస్ రవి, రాజేందర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్**

అక్షర దర్బార్, మహాదేవపూర్ : వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాలేశ్వరంలోని అంతర్రాష్ట్ర చెక్పోస్ట్, మహదేవపూర్,సూరారం,ఎన్కపల్లిగ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీచేశారు సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు కొనుగోలను వేగవంతం చేయాలని ట్యాబ్ లలో వెంటనే వివరాలను ఏంటో చేయాలని సూచించారు. కాలేశ్వరంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, మహాదేవపూర్ లోని కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం మరియు సదుపాయాలను పరిశీలించారు. వసతి గృహాల్లో ఆహారం సరుకుల నాణ్యత లోపిస్తే వెంటనే తొలగించాలని వాటిని ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు